నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం 01
మార్చి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు



# విజయ్ శ్రీ ని గెలిపిద్దాం బాబుకి బహుమతి ఇద్దాం : నెలవల

### పార్టీ కార్యాలయం వద్ద టీడీపి అభ్యర్థి ప్రచార కార్యక్రమం

### గోమతి నుండి పెళ్లకూరు వరకు బైక్ ర్యాలీ

### టీడీపి జెండాను ఆవిష్కరణ చేసిన నెలవల

### పెద్దఎత్తున పాల్గొన్న నాయకులు కార్యకర్తలు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జనసే పార్టీ ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు బహుమతిగా ఇవ్వాలని సుళ్ళూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని కొత్తూరు టీడీపీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు సంచికిష్టయ్య ఆధ్వర్యంలో టిడిపి అభ్యర్థి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోమతి నుండి పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీతో నియోజకవర్గ టీడీపి ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం,టిడిపి అభ్యర్థి నెలల విజయ్ శ్రీ హాజరయ్యారు.కొత్తూరు పార్టీ కార్యలయం టీడీపి జెండాను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలంలోని నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా ఉండి మండలంలో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజారిటీ తెచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఎన్నికలకు మరి ఎంతో సమయం లేదని గ్రామస్థాయి నుంచి ప్రతి ఒక్కరూ ఇప్పటినుంచే యుద్ధానికి సిద్ధం అవ్వాలని వారు తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి దళితులకు ఎంతో అన్యాయం చేశారని దళితులకు రావాల్సిన సబ్ ప్లాన్ నిధులు కూడా పక్కత్రోవ పట్టించారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో యువత రైతులు బాగుపడాలంటే నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్,మండల ప్రధాన కార్యదర్శి సర్పంచుల సంఘం కార్యనిర్వాహ కార్యదర్శి దేవా రెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి , గూడూరు సుధీర్ రెడ్డి, అవదానం సుధీర్,సీనియర్ నాయకులు దామెర ప్రసాద్ నాయుడు, నూతలపాటి ప్రసాద్ నాయుడు, తాళ యుగంధర్, పసుపులేటి రవికుమార్, హరి నాయుడు,వేలూరు రమణయ్య, ఏంపల్లి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఐ టీడీపి అధ్యక్షులు గోపాల్ కృష్ణ, మండల ఐ టీడీపి అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విధులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## .. కలెక్టర్ హరి నారాయణన్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**ఎన్నికల నిర్వహణ కోసం నియమింపబడిన నోడల్ అధికారులు ఇకపై ఎన్నికల విధులపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ సూచించారు. గురువారం తిక్కన ప్రాంగణంలో ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ నోడల్ అధికారులు చేయవలసిన పనులకు సంబంధించి చెక్ లిస్టు తయారు చేసుకుని ఆ ప్రకారం పని చేయాలన్నారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించడానికి సెంట్రల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సోమవారం నుండి నగరపాలక సంస్థ కార్యాలయంలో24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని ,అందుకు అనుగుణంగా ప్రతి నోడల్ అధికారికి సంబంధించి మూడు షిఫ్టుల్లో సిబ్బంది నియమించుకోవాలన్నారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకు సంబంధించిన సమాచారం, సమస్యలు కంట్రోల్ రూమ్ కు తెలియజేస్తారని సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, నోడల్ అధికారులు బాపురెడ్డి, సుస్మిత రెడ్డి, కన్నమ నాయుడు ,పద్మావతి, సురేష్ తిరుపతయ్య, పలువురు పాల్గొన్నారు.అనంతరం జిల్లా ఎన్నికల అధికారి టీం అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలు అర్థం చేసుకొని ఎన్ని కల విధుల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని సూచించారు. డీఈఓ టీం ,నోడల్ అధికారులతో సంప్రదిస్తూ ఎన్నికల సంఘానికి పంపవలసిన నివేదికలను సేకరించి నిర్ణీత సమయంలో ముఖ్య ఎన్నికల నిర్వహణ అధికారి కార్యాలయానికి పంపించడంలో సహకరించాలన్నారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, కలెక్టరేట్ ఏవో శర్మ ఎలక్షన్ తాసిల్దార్, సుబ్రహ్మణ్యం, పలువురు తాసిల్దార్లు, డీటీలు సీనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# టీడీపి లోకి వైసీపీ నాయకులు

## నాయకులతో కలిసి చర్చించిన మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు మేజర్ పంచాయతీ నుండి వైసీపీ కి చెందిన పలువురు ముఖ్య నాయకులు వారి పదవులకు రాజీనామా చేశారు. త్వరలో టీడీపి లో చేరుతానని పేర్కొన్నారు .ఈసందర్భంగా గురువారం మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ చెన్నూరు గ్రామంలోని వైసీపీ నాయకుడు శ్రీకి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి నివాసానికి వెళ్లి నాయకులతో చర్చించారు.వైసీపీ ముఖ్య నాయకులు గూడూరు ఏ.ఎం.సి డైరెక్టర్ అల్లూరు కరుణాకర్ రెడ్డి,వైసీపీ తిరుపతి పార్లమెంట్ సెక్రటరీ శ్రీకిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,పార్లమెంట్ సేవాదల్ సెక్రటరీ కందలి మురళి రెడ్డి వారి పదవులకు రాజీనామ చేశారు.అనంతరం ముఖ్య నాయకులు 24 సొసైటీ మాజీ ప్రెసిడెంట్ ముప్పాల సుధాకర్ రెడ్డి,మాజీ నీటి సంఘ అధ్యక్షులు, ఉగ్గుముడి వెంకటకృష్ణ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఉగ్గుముడి రవీంద్ర రెడ్డి,యల్లసిరి శ్రీనివాసులు రెడ్డి తదితరులను కలసి త్వరలో పార్టీ లోకి రావాలని మాజీ ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి గెలుపునకు కృషి చేయాలన్నారు.గత ఎలెక్షన్ లలో చెన్నూరు లో మెజారిటీ తగ్గిందని, ఇప్పుడు వీరి రాక తో మెజారిటీ వస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు నాయకులు మట్టం మురళి,తోడేటి శివకుమార్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడుకి ఘనంగా వీడ్కోలు

గూడూరు, మేజర్ న్యూస్ గూడూరు మండల పరిధిలోని విందూరు గిరిజన కాలనీలో ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నేరెళ్ల వెంకట సుబ్బారావు పదవీ విరమణ సందర్భంగా పాఠశాల సిబ్బంది, ఎంఈఓ, లు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు సనత్ కుమార్, కాంచనలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులు తీర్చిదిద్ది వారి ఉన్నతకి సహకరించిన వెంకట సుబ్బారావు సేవలు వెలకట్టలేనిమన్నారు. ఆయురారోగ్యాలతో ఆయన ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విందురు మాజీ సర్పంచ్ ఎగిరెడ్డీ మల్లికార్జున్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ సుధాకర్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నారంపేటలో బిజెపి ప్రజాపోరు



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు మండలం నారంపేటలో బుధవారం బిజెపి నాయకులు ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి కాలమ్ బుజ్జిరెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ వైసిపి పాలనలో జరుగుతున్న అన్యాయాలు,అక్రమాలను ఎండగడుతూ క్రేంద్రపభుత్వ ఇచ్చే పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్కు కేంద్రప్రభుత్వం అన్నివిదాలా సహాయసహకారాలంది స్తుందని బుజ్జిరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుడుముల సుధాకర్రెడ్డి, ఏఎస్పేట మండల బిజెపి అధ్యక్షుడు చెంచులురెడ్డి, స్థానిక నాయకుడు రామసుబ్బయ్య, ఆత్మకూరు నియోజకవర్గ మహిళామోర్చా ఇన్చార్జ్ కొల్లి రాజ్యలక్ష్మి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మున్సిపాలిటీలో బిజెపి ప్రజాపోరు



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** బిజెపి ప్రజాపోరు కార్యక్రమాన్ని గురువారం ఆత్మకూరు మున్సిపాలిటీపరిధిలోని వివిద ప్రాంతాల్లో నిర్వహించారు. స్థానిక ఏసిఎస్ఆర్కాలనీ, సత్రం సెంటర్, నెల్లూరుపాళెం, వెంకట్రావుపల్లి, టి.ముస్తాపురంలలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. దేశంలో నరేంద్రమోడీ అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ఆపథకాలద్వారా లబ్దిపొందినవారినీ కలుస్తూ కార్యక్రమం నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకుడు కుడుముల సుధాకర్రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి, అన్నిప్రాంతాల అభివృద్ధికి నరేంద్రమోడీ అనేక పథకాలు అమలుచేస్తూ కోట్లాదిరూపాయల నిధులు కేటాయిస్తున్నారని, మళ్లీ నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా ఉండే అవకాశం ఇవ్వాలని, బిజెపిని రానున్న ఎన్నికల్లో ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. అయోధ్యలో రామాలయం మోడీ హయాంలో జరగడం దేశానికే గర్వకారణమని బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి కాలమ్ బుజ్జిరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమం బిజెపి అధ్యక్షుడు కరటంపాటి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది. పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేను ప్రజాప్రతిని కాదా - నావార్డులో ప్రజలు కాదా

### -వివక్ష సాగాల్సిందేనా

### -వైసిపి రెబల్ కౌన్సిలర్ "సూరా"



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** నేను ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిని కాదా, కౌన్సిలర్ను కాదా, నా వార్డులో ప్రజలు కాదా, ఎందుకు తన వార్డు పట్ల వివక్ష చూపుతున్నారు అంటూ ఆత్మకూరు మున్సిపల్ 20వవార్డుకు చెందిన వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి ప్రశ్నించారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశానంతరం చైర్పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కమీషనర్ షేక్ ఫజులుల్లాలకు వినతిపత్రం అందజేశారు. తనవార్డులో అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కేటాయింపులో, సమస్యలు పరిష్కరించడంలో పాలకవర్గం, అధికారులు వివక్ష పాటిస్తున్నారని ఆయన విమర్శిస్తూ వారికి వివరించారు. ఎందుకీ వివక్ష, ఎంతకాలం సాగిస్తారు, తనను ఎన్నుకున్న ప్రజలకు తాను ఏం సమాధానం చెప్పాలి అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. పరిశీలిస్తామంటూ చైర్పర్సన్, కమీషనర్లు అక్కడనుండి వెళ్ళిపోయారు. భాస్కరరెడ్డి ప్రతిసమావేశంలో మాట్లాడుతున్నా, వినతిపత్రాలు సమర్పిస్తున్నా, ఆందోళనలు చేపడుతున్నా కంఠశోషగానే ఉంటోంది. మరి ఏం జరుగుతుందో చూడాల్సి ఉంది.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

### కేంద్రాలకు అరగంట ముందే రావాలి

### ఒక నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

### సీసీ కెమెరాలతో పటిష్ఠ నిఘా



**పొదలకూరు మేజర్ న్యూస్..** మండలంలో ఇంటర్ పరీక్షల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. రేపటి నుంచి 15వ తేదీ వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. అరగంట ముందే విద్యార్థులు ఆయా పరీక్షా కేంద్రాలకు రావాలని , ఒక నిమిషం ఆలస్య మైన లోపలికి ప్రవేశం ఉండదని అధికారులు సూచిస్తున్నారు. తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.పొదలకూరు పట్టణంలో గేట్ సెంటర్ లోనున్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ, శ్రీనివాసపురంలోనున్న కాకతీయ జూనియర్ కాలేజీల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 263 మంది విద్యార్థులు కాకతీయ జూనియర్ కళాశాలలో 191 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బల్లలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రైవేటు పరీక్షా కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ ,కాకతీయ జూనియర్ కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు గా కే.లక్ష్మీనారాయణ, బొలిగర్ల.దొరబాబు డిపార్టుమెంటల్ అధికారలుగా కల్పన, వెంకట కృష్ణయ్య విధుల్లో ఉంటారు.ప్రైవేటు కేంద్రమైన కాకతీయ కాలేజీలో కూడా ఇన్విజిలేటర్లు గా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉంటారు. అధికారులతో పాటు సిబ్బంది కేంద్రాల్లోకి సెల్ ఫోన్ తీసుకెళ్లడానికి వీల్లేదు. చీఫ్ సూపరింటెండెంట్ ఒక్కరికే కీప్యాడ్ ఫోన్ అనుమతిస్తారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి తీసుకెళ్లకూడదని వారు వెల్లడించారు.చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త ఆలయ లాంచనాలతో సత్కరించారు. ఆలయ అర్చకులు కాకర్ల సురేష్ గోత్ర నామాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ప్రజలందరూ ఆప్యాయంగా సురేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** విద్యార్థులు సమాజంలో క్రమశిక్షణతో మెలగాలని స్థానిక సిఐ వి.గిరిబాబ పేర్కొ న్నారు. ఆయన గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల్లో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ప్రధానంగా క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. విద్యార్థిదశలో బాగా చదవుకుని బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థిదశలో ఎలాంటి చె డువ్యసనాలకు బానిస కాకూడ దన్నారు. ఇతర వ్యాపకాలపై దృష్టిసారించకుండా చదువుపై ఏకాగ్రత కలిగివుండాలన్నారు. కొత్తవ్యక్తులు ఇచ్చే తిను బండారాలను తీసుకోకూడదన్నారు. ఏదైనా ఆపద అనిపిస్తే 100కు ఫోన్ చెయ్యవచ్చన్నారు. దిశచట్టంపై అగాహన కలిగివుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కర్నాటి ఇంద్రాసేనారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి.



**ఉదయగిరిమేజర్ న్యూస్.** పట్టణంలోని ఏఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో శుక్రవారంనుండి ఈనెల18వరకు. జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పరిక్షాకేంద్ర ఛీప్ సూపర్నెంట్, డిపార్ట్మెంట్ అధికారులు ఏ.రమణ, కమలహాసన్ గురువారం తెలిపారు. కళాశాల్లో విలేకర్లతో మాట్లాడుతూ పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా సౌకర్యాలు కల్పించామన్నారు. ఈపరిక్షాకేంద్రంలో ప్రధమ సంవత్సరం 355, ద్వితీయసంవత్సరం 330 మంది పరీక్షలకు హాజరుకానున్నారన్నారు.12గదులు ఏర్పాటుచేసి 15మంది ఇన్విజిలేటర్లను నియమిం చామన్నారు. విద్యార్థులు గంటముందుగా పరిక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్షలు ప్రశాంతంగా

## అభివృద్ధికి నోచుకోని కృష్ణపట్నం బీచ్.



### జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి.

**ముత్తుకూరు ఫిబ్రవరి 29 (మేజర్ న్యూస్ )** కృష్ణపట్నం పోర్టు వెంబడి ఉన్నటువంటి కృష్ణపట్నం సముద్ర తీర ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు విమర్శించారు. గురువారం సముద్ర తీర ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బొబ్బేపల్లి మాట్లాడారు. పర్యాటక రంగానికి ఎంతో అనువైన ప్రాంతం సముద్ర తీర ప్రాంతమని ఆయన పేర్కొన్నారు . పర్యటక రకంగానికి సంబంధించిన ప్రాంతాన్ని విస్మరించారని ఆయన విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణపట్నం తీరాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలన్నారు.ఈకార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమినేని వాణి భవాని, మండల సీనియర్ నాయకులు రహీం, మస్తాన్, గిరి, నికిత్, వెంకటాచలం మండల కార్యదర్శి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ





**అనుముసముద్రంపేట మేజర్ న్యూస్** ఏ ఎస్ పేట మండలం చిరమణ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ జ్యోతి రాణి, డాక్టర్ నాగ వినుత, గురువారం క్షయ వ్యాధి, (టీబీ) పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్షయవ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రీషన్ కిట్లను 9 మంది వ్యాధిగ్రస్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, సుధాకర్, ఎంపీహెచ్ఈఓ షేక్ షఫీ, పీహెచ్ఎన్, జ్యోతి హెచ్ వి సలోమి ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### వ్యాధి సోకిన వెంటనే సరైన వైద్య చికిత్స పొందాలి

### "ఎపిడమా లగిస్ట్ సూచన"



**దొరవారిసత్రం (సూర్య) మేజర్ న్యూస్:-** ప్రతి మనిషికి ఏ వ్యాధి సోకిన నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సరి అయిన వైద్య సదుపాయం పొందాలని, అప్పుడే వ్యాధిని ప్రాథమిక దశలోనే నయం చేయవచ్చుని ఎపిడమాలజిస్ట్ డా!! బి లావణ్య సూచించారు. ఆమె గురువారం దొరవారి సత్రం పి హెచ్ సి పరిధిలోని వడ్డి కండ్రిగ గ్రామంలో పలువురికి జ్వరాలు, ఓ వ్యక్తి జ్వరంతో మృతి చెందారన్న సమాచారంతో తిరుపతి జిల్లా వైద్యాధికారి డా!! యు శ్రీహరి ఆదేశాల మేరకు ఐ డి ఎస్ పి బృందంతో అధికారిని ఈ గ్రామం చేరుకున్నారు. అసలు ఇక్కడ శానిటేషన్ పరిస్థితి ఎలా ఉంది. ఎలాంటి రోగాలు సంభవిస్తున్నాయి. జ్వరాలు సోకితే వైద్య సిబ్బంది గా మీరు ఏం చర్యలు తీసుకుంటున్నారని అటు గ్రామస్తులను, ఇటు వైద్య సిబ్బందినిప్రశ్నించారు. పలువురికి ఉన్న జ్వరాలకు ఎలాంటి చికిత్స పొందుతున్నారు. ఏ రకమైన జ్వరాలు అన్న దానిపై ఆరా తీశారు. చనిపోయిన వ్యక్తి గత ఆరోగ్య పరిస్థితి తీసుకుంటే మూత్రపిండ సంబంధం వ్యాధికి మందులు మింగుతూ, లివర్ ఇన్ఫెక్షన్, తో పాటు పలు శరీర అవయవాలు పాడైపోయినట్లు ప్రైవేటు వైద్యుల నిర్ధారణలో ఉందని, దీని కారణంతోనే చనిపోయినట్లు మెడికల్ ఆఫీసర్ చైతన్య అధికారానికి వివరించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రతి గృహాన్ని సర్వే చేసి లార్వా మూలాలను నిర్మూలించి, ఫీవర్ సర్వే నిర్వహించారు. అదేవిధంగా ప్రతి కుటుంబీకులకు ఆరోగ్య విద్యను బోధించారు. వ్యాధిగ్రస్తులైన వారికి మందులతో పాటు, ఇంజక్షన్లు కూడా వేశారు. గ్రామంలో ఈ పరిస్థితి దృష్ట్యా ప్రతి గృహంలో బ్లీచింగ్ చెల్లించాలని కార్యదర్శి, సర్పంచికి తెలియజేశారు. గ్రామంలో సురక్షిత నీటి సరఫరా లేక, అందుబాటులో ఉన్న నేలబావి నీటిని సేవించడంతో పలు రోగాలు వస్తున్నాయని గ్రామస్తులు అధికారిని వద్ద మొరపెట్టారు. దీంతోఆమె నీరు సురక్షితమైన వా, కాదా అనేదానిపై పరీక్ష చేయించేందుకు నీటి నమూనాలు సేకరించి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఐ డి ఎస్ పి టీం సభ్యులు ఎస్.కె హి దయ తుల్లా, ఎన్ ప్రసాదరావు, మల్లికార్జున, పీహెచ్సీ ఆరోగ్య సిబ్బంది సిహెచ్ఓ సంపూర్ణమ్మ, పిహెచ్ఎన్ పద్మావతి, సూపర్వైజర్స్ గోపి కిరణ్, మైథిలి, ఎం ఎల్ హెచ్ పి జ్ఞానేశ్వరి, ఏఎన్ఎంలు వజ్రమ్మ, మహాలక్ష్మి, హెచ్ ఏ సుధాకర్, వెంకటయ్య, ఆశ వాలంటీర్స్ సుభాషిని, బుజ్జమ్మ, సునీత, ద్వారక సర్పంచ్ మహేష్, కార్యదర్శి మధుపాల్గొన్నారు.

## బంగారుపతక గ్రహీతకు “తారక్” అభినందనలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** జాతీయస్థాయి ఆల్ ఇండియా పెన్‌కాక్ చాంపియన్‌షిప్ ట్రోర్నమెంట్స్‌లో ఆత్మకూరు పట్టణానికి చెందిన క్రీడాకారుడు పి.సాయికిరణ్ బంగారుపతకాన్ని కైవసం చేసుకోగా ఆయనను స్థానిక డాక్టర్ బిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్, యువ పారిశ్రామికవేత్త బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి అభినందించారు. సాయికిరణ్ జాతీయస్థాయి పోటీలు మహారాష్ట్రలోని నాందేడ్‌లో జరుగగా హాజరై ఆంధ్రప్రదేశ్‌కు బంగారుపతకాన్ని సాధించారు. ఆయన ఈపోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక వసతిలేని విషయాన్ని గమనించిన తారక్‌నాథ్‌రెడ్డి అందుకు అవసరమైన మేరకు ఆర్థికసాయమందించిన విషయం తెల్సిందే. కాగా ఇప్పటికే జిల్లా, రాష్ట్ర,జోనల్ స్థాయిల్లో అనేక పతకాలు సాధించిన సాయికిరణ్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని బంగారుపతకాన్ని కైవసం చేసుకున్నాడు. దాంతో బుధవారం తారక్‌నాథ్‌రెడ్డి ప్రతిభ చూపిన సాయికిరణ్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఆత్మకూరుకు చెందిన క్రీడాకారుడు జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభ చూపి బంగారుపతకాన్ని సాధించడం పట్టణానికే గర్వకారణమని, ఆయన భవిష్యత్తులో మరిన్నిపతకాలు కైవసం చేసుకోవాలని తారక్‌నాథ్‌రెడ్డి ఆకాంక్షించారు. తనవంతుగా క్రీడాకారును ప్రోత్సహిస్తానని, సాయికిరణ్‌కు భవిష్యత్తులో కూడా తనవంతు చేయూతనిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్‌సొసైటి ప్రతినిధి మొహ్మద్‌సాధిక్‌హుస్సేన్, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పేరెంట్స్‌కమిటీ చైర్మెన్, నియోజకవర్గ ప్రవేటు టీచర్స్‌అసోసియేషన్ అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని శ్రీధర్‌గార్డెన్స్‌కళ్యాణమండపంలో బుధవారం ఓ వివాహకార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఏఎస్‌పేట మండలం దూబగుంటకు చెందిన వైసిపి నాయకుడు చిలుకూరు ఆనందరెడ్డి-పద్మ దంపతుల కుమార్తె హరితారెడ్డి ,ఆత్మకూరు పట్టణంలోని పంటవీధికి చెందిన చింతలపల్లి మస్తాన్‌రెడ్డి-లక్ష్మిల కుమారుడు సుజిత్‌రెడ్డిల వివాహమహోత్సవంలో పాల్గొన్న విక్రమ్‌రెడ్డి వధూవరులను ఆశీర్వదించి వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నారంపేటలో బిజెపి ప్రజాపోరు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం నారంపేటలో బుధవారం బిజెపి నాయకులు ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి కాలమ్ బుజ్జిరెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ వైసిపి పాలనలో జరుగుతున్న అన్యాయాలు,అక్రమాలను ఎండగడుతూ క్రేంద్రపభుత్వ ఇచ్చే పధకాలను రాష్ట్ర ప్రభుత్వ పధకాలుగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రప్రభుత్వం అన్నివిదాలా సహాయసహకారాలందిస్తుందని బుజ్జిరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, ఏఎస్‌పేట మండల బిజెపి అధ్యక్షుడు చెంచులురెడ్డి, స్థానిక నాయకుడు రామసుబ్బయ్య, ఆత్మకూరు నియోజకవర్గ మహిళామోర్చా ఇన్‌చార్జ్ కొల్లి రాజ్యలక్ష్మి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాగరికతను చాటిచెప్పేది దర్జీలే

### -టైలర్స్‌డేలో నాయకులు

ఆత్మకూరు,మేజర్‌న్యూస్: నాగరికతను చాటిచెప్పే విధంగా దుస్తులను కుట్టేవారు దర్జీలు(టైలర్స్) అని ఆత్మకూరు ఏఎంసి మాజీ చైర్మెన్, బిజెపి సీనియర్ నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ టైలర్స్‌డే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలుత టైలర్లు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓల్గా టైలరింగ్ షాపువద్ద .జరిగిన కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ అందరికీ టైలర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. టైలరింగ్ అనేది అనాదిగా సాగుతున్న వృత్తి అని, నాగరికత మార్పు ప్రారంభదశలో దర్జీలదే కీలకపాత్ర అని సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే మారుతున్న అధునాతన పరిస్థితుల్లో రెడిమేడ్ దుస్తుల వినియోగం బాగా పెరిగిపోయి దర్జీల జీవనం కష్టతరంగా మారిందన్నారు. వారి ఉపాధి, సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతా క్రమంలో చర్యలు తీసుకోవాలని, అరవయ్యేళ్ళ వయసుమీరిన దర్జీలకు నెలకు ఐదువేల రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో



ఏఎంసి మాజీ చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ మండల ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, టైలర్స్‌అసోసియేషన్ ప్రతినిధులు మహబూబ్‌బాషా(ఓల్గాటైలర్), మార్వ్ టైలర్ గౌస్‌మొహిద్దీన్, రహీమ్‌బాబు, యస్థానిబాషా, గోరీసుల్తాన్, గోరీషబ్బీర్,వందలాదిగా దర్జీలు పాల్గొన్నారు.

# ఆరోగ్యసురక్షలో 439మందికి వైద్యపరిక్షలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని అర్బన్ పిహెచ్‌సి ఆవరణలో బుధవారం మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం సచివాలయానికి సంబంధించిన జగనన్నఆరోగ్యసురక్ష-2 కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు 439మందికి వైద్యపరిక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఆరోగ్యసురక్ష కార్యక్రమ లక్ష్యాలను వైద్యాధికారులు వివరించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ పర్యవేక్షణలో అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహారప్రదర్శన స్టాల్ ఏర్పాటు చేయగా మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా, వైద్యాధికారులు పరిశీలించి వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా, పర్యవేక్షకులు ఎస్.సుధాకర్, ఎంపిహెచ్‌ఎస్ యు.పార్వతి,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఏ.మస్తానమ్మ, వాణిశ్రీ, వేణుకుమారి, పరమేశ్వరి,సుప్రజ, కేశవమ్మ, లక్ష్మినారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్‌ఫేర్ నిర్వహణ విద్యార్థులకు బహుళప్రయోజనకరం





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** సైన్స్‌ఫేర్‌ను నిర్వహించడం విద్యార్థులకు బహుళప్రయోజనకరమని ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి పేర్కొన్నారు. ఆమె ఆధ్వర్యంలో బుధవారం పాఠశాలలో పెద్దఎత్తున సైన్స్‌ఫేర్ కార్యక్రమం నిర్వహించారు. సైన్స్‌పితామహుడు సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అనంతలక్ష్మి ప్రసంగిస్తూ ఈసైన్స్‌ఫేర్‌ల నిర్వహణతో విద్యార్థుల్లో మేధాసంపత్తి పెరుగుతుందని, సరికొత్త శాస్త్రవిజ్ఞాన పరిశోధనాలోచనలు రేకెత్తుతాయని, వారిలో సృజనాత్మకత వెలికితీయబడుతుందని, పోటీతత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా ఇష్టపడి చదువుకొని సరికొత్త ప్రయోగాలను ఆవిష్కరించి శాస్త్రవేత్తలు కావాలని, ఉజ్వల భవిష్యత్తు పొందాలని ఆమె కోరారు. ఈసందర్భంగా విద్యార్థులు అనేక నమూనాలు రూపొందించి ప్రదర్శించగా అందరూ తిలకించి పరిశీలించారు. అందులో ప్రతిభ చూపినవారిని ఎంపికచేసి బహుమతీప్రధానం గావించారు. ఈసైన్స్‌ఫేర్ స్ఫూర్తితో విద్యార్థులు మున్ముందు సరికొత్త అంశాలను రూపొందించి ఆవిష్కరించాలని, భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా మారే అవకాశాలను పెంపొందించుకోవాలని అనంతలక్ష్మి కోరారు. ఈకార్యక్రమంలో స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు ప్రమీలమ్మ, బి.సి.పెంచలయ్య, లక్ష్మికుమారి, ఇతర ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మురుగుళ్ళ హైస్కూల్లో ఘనంగా సైన్స్‌దినోత్సవం





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం మురుగుళ్ళ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో బుధవారం జాతీయసైన్స్‌దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెడ్మాస్టర్ బి.శివప్రసాద్‌రావు ఆధ్వర్యంలో సైన్స్ టీచర్లు మేకల ప్రభావతి, టి.ఉమామహేశ్వరిల సహకారంతో ఈకార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పలునమూనాలను రూపొందించి ప్రదర్శించారు. రాకెట్‌ప్రయోగాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపడంతోపాటు పలురకాల సైన్స్‌ప్రాజెక్ట్‌ను ప్రదర్శించారు. మురుగుళ్ళ ఉన్నత, ప్రాథమిక,ఎస్సీకాలనీ పాఠశాలల విద్యార్థులు, నల్లపురెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శించిన నమూనాలను పరిశీలించి విజేతలను ఎంపికచేసి వారికి బహుమతులందజేశారు.

# తడలో బిజెపి ప్రజా పోరు యాత్ర



**తడ (సూర్య) మేజర్ న్యూస్:**-భారతీయ జనతా పార్టీ ప్రజా పోరు యాత్ర తడ మండలం తడ టౌన్ లో గురువారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సూళ్లూరుపేట అసెంబ్లీ ప్రజా పోరు కన్వీనర్ బొల్లకాయల విజయభాస్కర్ మాట్లాడుతూ అభివృద్ధికి ప్రథమ స్థానం భారతీయ జనతా పార్టీతోనే సంక్షేమం స్కీములు తప్పితే స్కాము లేని ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం. అంతేకాకుండా అధునాతర రైల్వేస్టేషన్లో, ఓడరేవులు, విమానాశ్రయం,లో సైనికులకు అదునాతర ఆయుధాలు ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వనిదే అని అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రజా పోరు అసెంబ్లీ కన్వీనర్ బొల్లకాయల విజయభాస్కర్ తడ మండల అధ్యక్షులు రాచర్ల కృష్ణమూర్తి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపి స్థానిక నాయకులు చెల్లయ్య యనమల యనమల అశోక్ ఆరూరు సుధాకర్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## బిజెపితోనే సంక్షేమ పథకాలు అమలు-

## బొల్లకాయల విజయభాస్కర్



**తడ (సూర్య) మేజర్ న్యూస్:**-భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేయడం సాధ్యమవుతుందని బిజెపి ప్రజా పోరు సూళ్లూరుపేట అసెంబ్లీ కన్వీనర్ బొల్లకాయల విజయభాస్కర్ అన్నారు. తడ మండలం తడ టౌన్ లో బిజెపి ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప%శ్రీ%అధునాతన రైల్వేస్టేషన్ లు,ఓడరేవులు, విమానాశ్రయలు నిర్మించడం తోపాటు సైనికులకు అదునాతన ఆయుధాలు ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తడ మండల అధ్యక్షులు రాచర్ల కృష్ణమూర్తి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపి, స్థానిక బిజెపి నాయకులు చెల్లయ్య,యనమల యనమలఅశోక్, ఆరూరు సుధాకర్,పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయా స్వామిని దర్శించుకున్న

## కాకర్ల సురేష్



దుత్తలూరు మండలం నందిపాడు సెంటర్ లోగల శ్రీ అభయాంజనేయ స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం లో ఉదయగిరి నియోజక వర్గ టిడిపి అభ్యర్థి,కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త ఆలయ లాంచనాలతో సత్కరించారు. ఆలయ అర్చకులు కాకర్ల సురేష్ గోత్ర నామాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ప్రజలందరూ ఆప్యాయంగా సురేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ ని ఆశీర్వదించండి.





## మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం,మాజీ ఏ యం సి చైర్మన్

## .శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తెలుగుదేశం పార్టీ అధిష్టానం సూళ్లూరుపేట నియోజకవర్గ తెలియజేసిన పార్టీ అభ్యర్థిగా నిలవల విజయశ్రేణి ప్రకటించిన నాటి నుండి సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ప్రచారంలోదూసుకుపోతున్నారు. గురువారం నాడు పెళ్లకూరు మండలం లో నిర్వహించే తెలుగుదేశం -జనసేన పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ పరిచయ వేదిక కార్యక్రమం, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించేందుకు నాయుడుపేట పట్టణంలోని గోమతి సర్కిల్ వద్ద నుండి భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మరియు శిరసంబటి విజయభాస్కర్ రెడ్డిలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయ్ శ్రీని ఆశీర్వదించాలని కోరారు. నాయుడుపేట పట్టణ మరియు పరిసర ప్రాంతాలు మరియు పెళ్లకూరు మండలంలోని అన్ని గ్రామాల నుంచి గోమతి సెంటర్ వద్దకు చేరుకున్న తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ శ్రేణులు ఈ ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నెలవల విజయ్ శ్రీ పరిచయ వేదిక ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న శ్రేణులు విజయశ్రేణి రాబోవు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబునాయుడు కు బహుమతిగా అందజేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధులు గా సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం, ఏఎంసి మాజీ చైర్మన్ శిరసన్నంబెటి విజయభాస్కర్ రెడ్డి, పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య మొదలగు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యధాతధంగా ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిల్‌సమావేశం







## -వాదోపవాదాలు బుస్... చర్చలు,సమాధానాలు తుస్...

## - అంశాలు ఫుల్... చర్చలు నిల్...

## -చర్చలేకుండా బడ్జెట్ ఆమోదం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గతంలోలాగే యధారాజాతధాప్రజ, వాదోపవాదాలు కాసేపు బుస్‌మనడం, ఎలాంటి ఫలితంలేకుండా తుస్‌మనడం, అంశాలు ఫుల్‌గా పెట్టడం, చర్చలు నిల్‌గా ఉండడం, ఎలాంటి చర్చల్లేకుండా బడ్జెట్‌కు మూడుముక్కల్లో ఆమోదం తెలుపడంగా సాగింది. గురువారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశమందిరంలో చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన, కమీషనర్ షేక్ ఫజులుల్లా ఆధ్వర్యంలో కౌన్సిల్‌సమావేశం నిర్వహించారు. ప్రతి సమావేశంలో ఫుల్‌గా అంశాలు అజెండాగా రూపొందించడం, వాటిని ఒక ఉద్యోగిచేత పాఠ్యపుస్తకాన్ని విద్యార్థి చదివినట్లుగా గంటలకొద్దీ చదవడం, ఈలోగా అందరికి విసుగురావడం, ఆకలి వేయడం మమ అని లేచి వెళ్ళిపోవడం జరుగుతోంది. ఈదపా కూడా సాధారణ అజెండాలో 85 అంశాలు, టేబుల్ అజెండా అంటూ 3అంశాలు, ప్రత్యేకంగా బడ్జెట్ అజెండా ప్రవేశపెట్టారు. మధ్యాహ్నం 3.30గంటలకు సమావేశం ప్రారంభంకాగా అందరువచ్చి ఆరంభమయ్యేసరికి 4గంటలయింది. ఇక ఏయి అజెండా అంశాలను చదవనారంభించారు. కొందరు తాత్కాలిక కార్మికులను విధుల్లో చేర్చుకునే విషయమై వైస్‌చైర్మెన్ ఈ అంశాన్ని వాయిదా వేయాలని కోరారు. ఈ అంశానికి ఆమోదం తెలపాలని వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భ్కారరెడ్డి పట్టుబట్టగా ఆ10మందిలో ఇద్దరికి మాత్రం ఆమోదం తెలపాలని చైర్‌పర్సన్ కోరగా వైస్‌చైర్మెన్ వాయిదా వేయాల్సిందే అని పట్టుబట్టారు. ఇక మండలంలోని నారంపేట వద్ద పారిశ్రామిక పార్కుకు ఆత్మకూరు మున్సిపాలిటీనుండి నీరు ఇవ్వాలన్న అంశాన్ని తెలుగుదేశం కౌన్సిలర్ గౌస్‌బాషా తీవ్రంగా వ్యతిరేకించారు. వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, మరో తెలుగుదేశం కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులునాయుడు కూడా ఈఅంశాన్ని తీవ్రంగా వ్యరేకించి ఎవరూ ఆమోదించరాదని, ఒక వేళ ఆమోదించినా ప్రజావ్యతిరేకత చవిచూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. నాలుగు అంశాలు తప్ప మిగతా అంశాలను ఆమోదించినట్లుగా చెప్పసాగారు. అయితే ఏఏ అంశాలకు ఆమోదం లభించింది, వేటికి వాయిదా పడిందన్న విషయమై చైర్‌పర్సన్‌కానీ, కమీషనర్ కానీ స్పష్టత ఇవ్వలేదు. ఏదో గూడూపుఠాణి అని కొందరు కౌన్సిలర్లు వ్యాఖ్యానించడం విన్పించింది. ఇదిలా ఉండగా బడ్జెట్ అంటూ వివరాలు చదివి విన్పించగా అందులో గత ఆర్థికసంవత్సర మిగులు నిధులు 5కోట్లా58లక్షలా44వేలా141రూపాయలు ఉన్నాయని చదవగానే కౌన్సిలర్లు సూరాభాస్కరరెడ్డి, గౌస్‌బాషా, శ్రీనివాసులునాయుడులు ఆ నిధులు ఉన్నాయా అని అడుగగా ఉన్నాయని కమీషనర్ సమాధానమిచ్చారు. మరి అంత నిధులు ఉండగా కార్మికులకు జీతాలు, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలి కదా అని వారు నిలదీశారు. నిధులు నిల్వ కాగితాలకే పరిమితమా అని ప్రశ్నించారు. ఇవి సాధారణ నిధులు కాదని, వివిద ప్రభుత్వసంక్షేమపధకాల నిధులని, ఆయా ఖాతాల్లో ఉంటాయని కమీషనర్ సమాధానమిచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అంటూ ప్రారంభనిల్వ 6కోట్లా33లక్షలా96వేలా741రూపాయలు, వివిద జమలు 14కోట్లా5లక్షలా10వేలా975రూపాయలని, ఖర్చులు 13కోట్లా24లక్షలా49వేలా375రూపాయలని, మిగులు 7కోట్లా14లక్షలా58వేలా341రూపాయలుగా చూపగా ఎలాంటి చర్చలు లేకుండానే ఆమోదం అనేశారు. ఈసమావేశంలో మున్సిపల్ ఏయి జూపల్లి ప్రసాద్, ఆర్ఐ సయ్యద్ ఖాసిమ్, కౌన్సిలర్లు మహబూబ్‌బాషా, కౌసల్యమ్మ, రమాదేవి, కామాక్షయ్యనాయుడు, శివకోటారెడ్డి, రాజశేఖర్, నౌషాద్‌బేగమ్, పొడమేకల పెంచలయ్య, తిరుపతమ్మ, త్రివేణి, విజయజ్యోతి, స్వరూపారాణి, రమాదేవి, గంధళ్ళ వేణు, దిల్షాద్‌బేగమ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద శాత్తువలన యానాదిరెడ్డి విగ్రహం కూలిపోయినది: రెండో పట్టణ సీఐ కే శ్రీనివాసరావు.



**కావలి మేజర్ న్యూస్** :కావలి పట్టణంలో బుధవారం తెల్లవారుజామున 12 గంటల దాటిన తర్వాత ఉదయగిరి బ్రిడ్జి నుంచి హైట్ లోడు ధాన్యంతో వస్తున్న లారీ అక్కడ ట్రిప్పుకొని ముసునూరు వైపు వెళుతుండగా అక్కడ బిగించబడిన డిష్ వైర్లు లారీకి తగులుకొని ఆ విగ్రహానికి చుట్టుకొని మెల్లిగా ఆ విగ్రహం కూలిపోవడం జరిగిందని, ఈ విషయాన్ని సిసి ఫుటేజ్ లో చూసామని కావలి రెండో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు పత్రికా ముఖంగా తెలిపారు. కాబట్టి కావలి పట్టణ నాయకులు ప్రతిపక్షాలు ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఇది ప్రమాద శాత్తు మాత్రమే జరిగిందని, కక్షపూరితంగా జరిగిన విషయం కాదు అని తెలిపారు. కావలి సిఐ వివరణతో కావలి పట్టణ ప్రజలు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకున్నారు. లేకపోతే ప్రతిపక్షాలు విపక్షాలు ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకోకుండా సీసీ ఫుటేజ్ ద్వారా ఈ విషయం తెలియపరచడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా.






**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గురువారం కావలి ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్స్ తమకు రావాల్సిన బకాయిలు మరియు సిపిఎస్ రద్దు ఐ ఆర్ ప్రకటించాలని డిమాండ్స్ తో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు 21 వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని అంతేకాకుండా పిఎఫ్ మరియు ఏపీ జి ఎల్ ఐ సి ,ఎర్న్ లీవ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అయ్యార్ 30% ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావలి, బోగోలు, జలదంకి మండల శాఖల ఆధ్వర్యంలో ఏపీ కావలి ఏపీటీఎఫ్ డివిజన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు రాష్ట్ర కౌన్సిలర్ గొబ్బెల కిష్టయ్య కటారి నరసింహారావు జిల్లా ఉపాధ్యక్షులు రఘునాథరెడ్డి కావలి మండల అధ్యక్షులు రఘునాథరావు ప్రధాన కార్యదర్శి మధుసూదన్ కావలి టౌన్ బోగోలు, జలదంకి మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య, ప్రధాన కార్యదర్శి సాయిరాం సింగ్ ,మరియు పెన్షనర్స్ పెద్ద ఎత్తున ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పడిపోయిన విగ్రహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేరామిరెడ్డి.

**కావలి మేజర్ న్యూస్** కావాలి పట్టణం మాజీ మంత్రి మరియు నాలుగు సార్లు శాసనసభ్యులుగా ఎన్నికైన స్వర్గీయ కలిగి యానాదిరెడ్డి విగ్రహాన్ని స్థానిక ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో నిర్మించడం జరిగింది. అయితే ప్రమాదవశాత్తు ఆ విగ్రహం పడిపోయినది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఉదయగిరి బ్రిడ్జి కోడలు యానాదిరెడ్డి విగ్రహం పడిపోయిన స్థితిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, ఏ పార్టీ కూడా కావాలని ఈ విగ్రహం పొడగట్టి ఉండరని ఆయన కావలి పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు కావాల్సిన ఆత్మీయుడని తెలిపారు. విగ్రహం అడుగుభాగం సరిగా లేనందువలన విగ్రహం పడిపోయి ఉంటుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విగ్రహం పడిపోవడానికి కారణాలు పోలీసులు పరిశీలిస్తున్నారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కేతిరెడ్డి జగదీశ్ రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



అనంతరం ఈ విగ్రహాన్ని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో భద్రపరచడం అయినది.

# యానాదిరెడ్డి విగ్రహం పడిపోవడం దురదృష్టకరము కావ్య కృష్ణారెడ్డి .



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక బ్రిడ్జి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో మాజీ మంత్రి తిరుగులేని శాసనసభ్యులుగా ఎన్నికై ప్రజల్లో మంచి సుస్థిర స్థానాన్ని సంపాదించిన వ్యక్తి యానాదిరెడ్డి విగ్రహం పడిపోవడం దురదృష్టకరమని విగ్రహాన్ని పరిశీలించడానికి వచ్చిన కావలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జ్ కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం యానాదిరెడ్డి విగ్రహం దిమ్మె ఎక్కి అక్కడ పడిపోయిన పరిస్థితిని చూసి అనంతరం పాత్రికేయలతో మాట్లాడుతూ, కావలి నియోజక వర్గమే కాకుండా జిల్లాలో కలిగి లాంటి నాయకుడు ఉండడు ఆయన ఎంత యథార్థత కలిగి అవినీతి రహిత గా ఉన్నారు అని ఆయన కాలంలో కావలి పట్టణ ప్రజలు కూడా ప్రశాంతంగా ఉన్నారని ఆయన విగ్రహం ఈ రీతిగా పడిపోవడం దురదృష్టకరమని, కావలి పట్టణ ప్రజల్లో విగ్రహం



పరిపోవడం వల్ల అనేక అనుమానాలు ఉన్నాయి కాబట్టి కావలి పట్టణ పోలీసులు ,మరియు మున్సిపల్ అధికారులు, సీసీ కెమెరా సహాయంతో ఈ దురదృష్టకరమైన కార్యం, ఎలా జరిగిందో ప్రజలకి తెలియవలసిన బాధ్యత ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ మాజీఎంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతు గంటి శ్రీకాంత్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింది.



### వైసీపీ ప్రభుత్వం చేసిన హత్యలకు అక్రమాలకు సిద్ధమా....

### -టీడీపీ కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి

**కావలి మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని తెలుగుదేశం పార్టీ కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ దొంగలకు వ్యతిరేకంగా తేదేపా జనసేన పోరాడుతున్నాయన్నారు. నిన్న జరిగిన టీడీపీ జనసేన తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ వణికిందన్నారు. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని అన్నారు. టీడీపీ జనసేన చేతులు కలిపింది మా వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, అధికారం కోసం కూడా కాదని, 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపాము అని అన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇది అని తెలిపారు.. రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైకాపా ఎమ్మెల్సీ అనంత్ బాబు హత్య చేసి ఆ, మృతదేహాన్ని వారి ఇంటికి డోర్ డెలివరీ చేశారని అన్నారు. టీడీపీ అన్న క్యాంటీన్లు తెరిచి పేదలకు రూ.5తో భోజనం పెడితే జగన్ రెడ్డి వాటిని మూయించి పేదల కడుపులు కొట్టారన్నారు. కరోనా సమయంలో ఫేస్ మాస్క్ అడిగినందుకు దళిత వైద్యుడు సుధాకర్ ను మానసిక వికలాంగుడిగా ముద్రవేసి చంపారన్నారు. వైఎస్సార్సీపీ వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారి పారిపోయాడన్నారు.క్రిడల్లోనూ రాజకీయం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిది అన్నారు.వై నాట్ 175 అంటున్న జగన్ రెడ్డికి అసలు మనం ఎందుకు ఓటు వేయాలో అడుగుతున్నామని, ఆయన ఏం సాధించారో తెలపాలన్నారు. జాబ్ క్యాలెండర్, డీఎస్సీ, ఉచిత ఇసుక ఎక్కడని ప్రశ్నించారు.వైనాట్ పులివెందుల అనే టార్గెట్ తో పులివెందులలో కూడా టీడీపీని గెలిపించి, జగన్ రెడ్డిని ఇంటికి పంపడం జరుగుతుందన్నారు.ప్రజల ప్రయోజనాల కోసం సూపర్ 6 పథకాలు చంద్రబాబు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.. రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూప్రింట్ టీడీపీ దగ్గర ఉందన్నారు. ప్రజల సొమ్ము దోచుకోకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. సాగునీరు అందించి రైతులను ఆదుకుంటామని, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, పాలన ద్వారా సంపాదించినసొమ్మును పేదలకు అందజేస్తామన్నారు..టీడీపీ జనసేన పొత్తుతో సూపర్ హిట్ అని, టీడీపీ విన్నింగ్, వైకాపా లూసింగ్ అని అన్నారు.



## పొదలకూరు నూతన ఎస్ఐ గా రామకృష్ణ..

**పొదలకూరు మేజర్ న్యూస్..** చానాళ్ల నుంచి ఇన్చార్జీ ఎస్ఐ తో కాలం నెట్టుకొస్తున్న పొదలకూరు పోలీస్ స్టేషన్ కు ఎట్టకేలకు గురువారం రెగ్యులర్ ఎస్ఐ ను నియమించారు. గుంటూరు రేంజ్ పరిధి రేపల్లె లో ఎస్ఐ గా పనిచేస్తున్న డి రామకృష్ణ ను పొదలకూరు ఎస్ఐ గా నియమించారు. రెగ్యులర్ ఎస్ఐ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఎస్ఐ రామకృష్ణ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో ట్రాఫిక్, ఈవ్ టీజింగ్, అసాంఘిక కార్యక్రమాలపై దృష్టి పెడతామన్నారు.

# త్వరలో జరగనున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి- జిల్లా కలెక్టర్ హరి నారాయణ.

**కావలి మేజర్ న్యూస్ :**కావాలి పట్టణంలో గురువారం రానున్న అసెంబ్లీ మరియు పార్లమెంటు ఎన్నికల సంబంధించి అన్ని ఏర్పాట్లు ప్రతిష్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణ ఆర్డిఓ సీనానాయక్ కి సూచించారు.కావలి నియోజక వర్గానికి సంబంధించిన ఈవీఎంలను భద్రపరచడం మేనేజర్, కమిషన్ డిస్ట్రిబ్యూషన్ శిక్షణ కార్యక్రమాల కోసం విశ్వదయ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిబంధనలకు అనుగుణంగా కళాశాలలో అణువుగా ఉండే గదులను ఈవిఎ0ములను భద్రత స్ట్రాంగ్ లొముల కోసం శిక్షణ తరగతుల కోసం ఎంపీగా చేసుకోవాలని తెలియజేశారు. పోలింగ్ పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ఎన్నికల విధుల కోసం వచ్చే సిబ్బందికి భోజనం కోసం అనువైన ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కావలి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయం కోసం ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ స్పూట్ ని అభ్యర్థులు వేచి ఉండే హాలును అనువుగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మీడియా మిత్రులతో మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లా ఎన్నికల అధికారిగా ప్రతి నియోజకవర్గంలో ఈవీఎంల భద్రత కోసం స్ట్రాంగ్ రూములు ట్రైనింగ్ నామినేషన్



స్వీకరణ స్కూల్ టీనేజ్ అనువుగా ఉన్న ప్రదేశాలను తనిఖీ చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత చేయవలసిన పనులను కూడా ఆర్డీవోతో చర్చించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్డీవోకి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సీనా నాయక్ తాసిల్దార్ నాగేష్ మున్సిపల్ కమిషనర్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా రంజిత పాలనే వైసీపీ ఎజెండా

**మాటలు కాదు నెరవేర్చి చూపించాం**

**కరువు చంద్రబాబు కవల పిల్లలు**

**దేశంలోనే పథకాలు ఆదర్శంగా నిలిచాయి**

**వ్యవసాయ శాఖ మంత్రి కాకాని**

**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** ఎన్నికలకు ముందు చెప్పిన ప్రతి హామీని తూచా తప్పకుండా నెరవేర్చిన ఘనత మా ప్రభుత్వం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. అనంత సాగర మండలం లోని ఉప్పలపాడు గ్రామానికి గురువారం ఆయన విచ్చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన పలు ప్రభుత్వ భవనాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. సమావేశంలో మాట్లాడుతూ ప్రజా రంజిత పాలనే ప్రభుత్వ లక్ష్యం అని దానిని నెరవేర్చేందుకు ఏ విషయంలోనూ రాజీ పడలేదని అన్నారు. బ్రిటిష్ కాలం నుండి ఉన్న చుక్కల భూమి సమస్యను తమ ప్రభుత్వం పరిష్కరించింది అన్నారు. రెండు లక్షల 60 వేల మంది ప్రభుత్వ నిర్ణయం ద్వారా లబ్ధి పొందారు అన్నారు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు దేశంలోనే ప్రతి రాష్ట్రానికి మార్గదర్శకం అయిందన్నారు. పార్టీలు, వర్గాలు అని చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయి అన్నారు. గతంలో ఏ పథకమైన పొందాలంటే జన్మభూమి కమిటీల అంటూ ప్రజలను గత ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది అన్నారు. చెప్పిన మాట చేసిన వాగ్దానాన్ని మరువకుండా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో నెరవేర్చేందుకు కృషి చేసింది అన్నారు. గ్రామీణ స్వపరిపాలనకు పెద్దపీటవేస్తూ పాలన అందించిన చంద్రబాబు అభివృద్ధి జరగలేదని చెప్పడం విడ్డూరంగా ఉంది అన్నారు. రైతులకు చంద్రబాబు గతంలో ఎన్ని విధాలుగా మేలు చేశారో చెప్పగలరా అంటూ ఆయన సవాల్ విసిరారు. ప్రజలకు మంచి చేయడం బాబుకు అలవాటు లేదని మాటలతోనే మభ్యపెట్టే మాంత్రికుడని ఎద్దేవా చేశారు. చంద్రబాబు వామనుడిగా పవన్ కళ్యాణ్ ని పాతాళంలోకి పంపిస్తారని అన్నారు. జనసేన పొత్తుతో టిడిపి రాబోవు ఎన్నికల్లోను చిత్తుగా ఓడిపోవడం ఖాయం అని జోష్యం చెప్పారు. ప్రతి పేదవాని జీవన ప్రమాణం మెరుగు, ఆర్థిక పరిపుష్టి సాధించాలంటే మరల వైసిపి పార్టీ నే దీవించాలని కోరారు. గ్రామస్థాయి సమస్యలపై ప్రస్తావిస్తూ ముస్లింల స్మశాన వాటిక ఏర్పాటుకు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తప్పక తన కృషి ఉంటుందని తెలిపారు. సీఎం చెప్పినట్లు మంచి





జరిగితేనే మీ అమూల్యమైన ఓటు వైసిపి పార్టీకి వేయాలని అన్నారు. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని ప్రస్తావిస్తూ అతికొద్ది కాలంలోనే నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి చేరువయ్యాడని అన్నారు. దివంగత గౌతమ్ రెడ్డి ఆశలను ఆశయాలను నియోజకవర్గంలో నెరవేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాడని అభినందించారు. మరల యువ నాయకుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజలకు ఉంది అన్నారు. గ్రామంతోను ఉరిబిండి ప్రభాకర్ రెడ్డి తోను తనకు దశాబ్దాల కాలం పార్టీ ఆత్మీయ అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. గ్రామ అభివృద్ధి విషయంలో ప్రభాకర్ రెడ్డి చూపిస్తున్న తపన గమనిస్తే ఈ తరహా నాయకుడు ప్రతి గ్రామంలోనూ ఉండాల్సిన అవసరం ఉంది అన్నారు. తమ ప్రభుత్వ పాలనలో ప్రతి ఏడాది సుభిక్షంగా వర్షాలు కురుస్తున్నాయని రిజర్వాయర్లు నిండుతున్నాయని అన్నారు. బాబు హయాంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులతో కరువు తాండవించిందని అన్నారు. కరువు చంద్రబాబు ఇద్దరు కవల పిల్లలని చమత్కరించారు. కార్యక్రమంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రం రెడ్డి, మండల జడ్పిటిసి సభ్యులు పార్టీ కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి, ఎంపీపీ సంపూర్ణమ్మ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి లో గెలుపు నాదే.

**బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి ధీమా.**

**ముత్తుకూరు, ఫిబ్రవరి 29 (మేజర్ న్యూస్)** సర్వేపల్లి నియోజకవర్గంలో తాను విజయంసాధిస్తానని కచ్చితంగా గెలుపు నాదేనని రాష్ట్ర మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం పైనంపురం గ్రామపంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి నిర్వహించారు. ఆయనతోపాటు నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడారు. అసంపూర్తిగా మిగిలి ఉన్న ప్యాకేజీని తప్పనిసరిగా తాను ఇస్తానని ఆయన పేర్కొన్నారు. సర్వేపల్లి ఎన్నికల్లో గెలిచి



తీరుతానని మాజీ మంత్రి అన్నారు.. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెడకాల కాంతారావు , గ్రామ కమిటీ నాయకులు పట్టపు శోభన్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు, జనరల్ సెక్రెటరీ మల్లికార్జున యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు ముని రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు షేక్ అలీముత్తు, తెలుగు యువత కమిటీ కార్య నిర్వహక కార్యదర్శి దండు శ్రీనివాసులు , మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షులు ఏడుకొండలు, కార్యకర్తలు తదితరులు

## నేడు పొదలకూరు లో సోమిరెడ్డి పర్యటన!



**పొదలకూరు మేజర్ న్యూస్..**మండలంలోని మర్రిపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించే బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొంటారని పొదలకూరు తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. కావున తెదేపా నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

## కిలివేటి సంజీవయ్య ను పరామర్శించిన ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్.



**సూళ్లూరుపేట (మేజర్ న్యూస్):**సూళ్ళూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాతృమూర్తి శ్రీమతి కిలివేటి మస్తానమ్మ ఇటీవల మరణించినారని తెలుసుకొని సూళ్ళూరుపేట లోని కాదలూరు గ్రామానికి చేరుకుని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఎమ్మెల్యే సంజీవయ్యకు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవయ్య తల్లి గారైన మస్తానమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులందరూ ధైర్యం కోల్పోకుండా మాతృమూర్తి ఆశయాలకు కట్టుబడి ఉండాలని సూచించారు.

## మార్చ్ 7న రాష్ట్రవ్యాప్తంగా మైండ్ గేమ్ చిత్రం విడుదల

**ఆదరించి ఆశీర్వదించండి - డైరెక్టర్ కిషోర్ శ్రీకృష్ణ**



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ఎంవి మూవీ మేకర్స్ మరియు శ్రీ లక్ష్మీ మూవీ మేకర్స్ సంయుక్త నిర్మాణంలో రూపొందిన సైకాలజికల్ థ్రిల్లర్ చిత్రం " మైండ్ గేమ్" మార్చ్ 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా విడుదల కానుందని నెల్లూరు ప్రెస్ క్లబ్ నందు చిత్రం యూనిట్ సభ్యులు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిత్రగా దర్శకులు కిషోర్ శ్రీకృష్ణ మాట్లాడుతూ మైండ్ గేమ్ చలన చిత్రం సైకాలజికల్ థ్రిల్లర్గా ప్రేక్షకులను అలరిస్తోందన్నారు. ఈ చిత్రానికి కథ స్క్రీన్ ప్లే మాటలు దర్శకత్వం తానే వహించినట్లు తెలిపారు. ఇందులో హీరోగా శ్రీరామ్ హీరోయిన్లుగా మిధున ప్రియా, విజయలక్ష్మి నటించగా జబర్దస్త్ అప్పారావు, కూసువాటి వాసు, కిషోర్, ఈ కుమార్, శ్రీహరిలు సహనటులుగా నటించారని, కెమెరామెన్ బాలు ఏ బి సి డి, సంగీతం మహేష్, పాటలు ఎస్ ప్రవీణ్ కుమార్, ఎడిటింగ్ భరణి అందించారని తెలియజేశారు. మార్చి 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా చలనచిత్రం విడుదల కానుందని తెలిపారు. ఈ చిత్రాన్ని అందరూ ఆదరించి ఆశీర్వదించాలని నిర్మాతలు కోరారు. ఈ సమావేశంలో చిత్రం యూనిట్ సభ్యులు బెల్లంకొండ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# వి.పి.ఆర్ వెంటే నా పయనం - కేతంరెడ్డి వినోద్ రెడ్డి

## వేమిరెడ్డి కి మద్దతుగా అనుచరులతో భారీ ర్యాలీ



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి సమక్షంలో మార్చి 2న టీడీపీలో చేరుతున్న రాజ్యసభ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారికి మద్దతుగా నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి తన అనుచరులతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న తన అనుచరులతో కలిసి భారీ ర్యాలీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారి నివాసానికి చేరుకున్నారు. సుమారు వెయ్యి మందితో ఈ ర్యాలీ చేపట్టారు. అనంతరం వి.పి.ఆర్‌గారిని శాలువాలు, పుష్పగుచ్ఛాలు, గజ మాలలతో ఘన సత్కారం చేశారు. నాయకులు, కార్యకర్తలు, అనుచరులు భారీగా రావడంతో నివాస ప్రాంగణం కిటకిటలాడిపోయింది. జై వి.పి.ఆర్ నినాదంతో మార్మోగిపోయింది. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్‌రెడ్డి మాట్లాడుతూ.. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెంటే తన పయనమని, వచ్చే ఎన్నికల్లో ఆయన గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. సేవా మూర్తి, అజాతశత్రువు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లాంటి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ నాయకులు అంచెల సారథి నాయుడు, 51 డివిజన్ నాయకులు కాయల వరప్రసాద్, వెంకటేశ్వర్లు, మన్నేపల్లి వినయ్‌కుమార్, సుజన్ సింగ్ రాజ్‌పుత్, షేక్ హుస్సేన్, కుక్కా ప్రభాకర్, గార్లపాటి ప్రసాద్ రాయల్, అలెక్స్, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2న చంద్రబాబు పర్యటనపై టీడీపీ ముఖ్యనేతలతో వి.పి.ఆర్ సమీక్ష

## వీపీఆర్‌తో పాటు సభావేదికను పరిశీలించిన నారాయణ, అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి తదితరులు



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** మార్చి 2న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నెల్లూరుకు రానున్న నేపథ్యంలో గురువారం నెల్లూరు వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో టీడీపీ ముఖ్య నాయకులతో శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు.. సమీక్ష నిర్వహించారు. మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో పాటు టీడీపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తాళ్లపాక అనురాధ, ఇతర ముఖ్యనేతలు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ముఖ్య నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. టీడీపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మార్చి 2వ తేదీన నెల్లూరుకు రానున్నారని చెప్పారు. గౌరవప్రదమైన రాజకీయాలు చేసే వ్యక్తి రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అని అన్నారు. వి.పి.ఆర్‌తో పాటు వేలమంది అభిమానులు, జడ్పీటీసీలు, ఎంపిటిసిలు, కార్పొరేటర్లు, వైసిపీ నాయకులు టీడీపీలో చేరుతున్నారన్నారు. జిల్లాలో టీడీపీ బలోపేతమయ్యేందుకు ఇది శుభపరిణామమని సంతోషం వ్యక్తం చేశారు. డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నతమైన రాజకీయాలు చేసే వ్యక్తి అని అన్నారు. అయితే వైసీపీ అరాచక, నియంతృత్వధోరణితో వ్యవహరిస్తూ పార్టీ శ్రేణులకు గౌరవం ఇవ్వకపోవడంతో పలువురు బయటకు వచ్చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే వీపీఆర్ సైతం ఆ పార్టీలో గౌరవం దక్కలేదని రాజీనామా చేశారన్నారు. అయితే చంద్రబాబు ఆదేశాల మేరకు తామంతా టీడీపీలోకి ఆహ్వానించడంతో మార్చి 2న వేమిరెడ్డి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరనున్నారని చెప్పారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారితో కలిసి వారు సభా వేదిక స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శం ముఖ్యమంత్రి జగన్ పథకాలు

**ప్రకృతి వైపరీత్యాల కంటే.. బాబు విధానాల వల్లే ఎక్కువ నష్టం**

**- పిచ్చి, ఉన్మాదాన్ని మించి పవన్ భాష**

**- చంద్రబాబు, పవన్‌ను తొక్కితే.. పవన్ కల్యాణ్ తన పార్టీ కార్యకర్తలను తొక్కాడు**

**- మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి**



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతులకు అమలు చేస్తున్న పథకాలు– సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. నెల్లూరు నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో రూ.12,500 చొప్పన నాలుగు విడతల్లో రూ.50 వేలు రైతాంగానికి అందిస్తామని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాగ్దానం చేశారన్నారు. అధికారంలోకి వచ్చాక దాన్ని రూ.12,500లు నుంచి రూ.13,500లకు పెంచి.. ఐదేళ్లలో రూ.67,500 రైతుల ఖాతాల్లో జమ చేశారు. వైఎస్ఆర్–పీఎం కిసాన్ పథకం కింద ఐదేళ్లలో రూ. 34,288 కోట్లు రైతులకు సీఎం జగన్ ఆర్థిక సాయం అందజేశారన్నారు. తద్వారా ఒక్కో రైతుకు రూ.67,500 అందిందన్నారు.

**చంద్రబాబు హయాం కన్నా రెట్టింపుకు ధాన్యం ధర**

గతంలో ధాన్యం కొనుగోళ్లు ఎలా సాగేవో అందరికీ తెలుసని చంద్రబాబు హయాంలో పుట్టీ రూ.12,500కు అమ్మారనికానీ, ఇవాళ పుట్టి గిట్టుబాటు ధర రూ.18000 ఉంది. అయితే.. రూ.23,500 నుంచి రూ.24,000 వరకు పుట్టీ ధాన్యం అమ్ముడు అవుతోంది. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కన్నా 30% అధికంగా అమ్ముతోందన్నారు.రైతు రుణమాఫీ పేరుతో చంద్రబాబు గతంలో రైతులను దగా చేశారు అన్నారు. పిచ్చి, ఉన్మాదాన్ని మించి పవన్ భాష ఉదాహరణ అన్నారు. చంద్రబాబు, పవన్‌ను తొక్కితే.. పవన్ కల్యాణ్ తన పార్టీ కార్యకర్తలను తొక్కాడని విమర్శించారు

# అభివృద్ధే నా ప్రధాన అజెండా - ఎంపీ ఆదాల

**ఆశీర్వదించండి రూరల్లో రూ.1000 కోట్ల అభివృద్ధి చేసిసూపిస్తా**

**మీరు వేసే ప్రతి ఓటు(వైస్సార్సీపీకీ) అభివృద్ధికి పునాది**

**10 నెలల్లో రూ.150 కోట్ల అభివృద్ధి సాధ్యం...**

**5 ఏళ్లలో రూ.1000ల అభివృద్ధి కూడా సాధ్యమే**





**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్..** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి నిర్మాణ పనులు జరగవేగంతో పూర్తి చేయడం జరిగిందనేందుకు 41వ డివిజన్లో గురువారం రూ.1.99 కోట్ల నిధులతో పూర్తిఅయి ప్రారంభిస్తున్న అభివృద్ధి నిర్మాణ పనులే నిదర్శనమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జ్ బాధ్యతలు చేపట్టిన 10 నెలల కాలంలో రూ.150 కోట్లకు పైబడి నిధులతో అభివృద్ధి నిర్మాణ పనులను పూర్తిచేయడం సాధ్యమైందని, ఐదేళ్ల కాలంలో రూ.1000 కోట్ల అభివృద్ధి నిర్మాణ పనులు పూర్తిచేసి రూరల్ ను సమగ్రంగా అభివృద్ధి చేయడం అసాధ్యమేమి కాదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. రూరల్ నియోజకవర్గం అభివృద్దే నా ప్రధాన అజెండాగా నిర్ణయించుకొని అందుకు తగ్గట్టుగా డెవలప్మెంట్ మాస్టర్ ప్లాన్ ను రూపొందించి అడుగులు ముందుకు వేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. 41వ డివిజన్ కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు కువ్వాకొల్లు బాబ్జి యాదవ్ ల ఆధ్వర్యంలో రూ.1.99 కోట్ల నిధులతో పూర్తి అయిన అభివృద్ధి నిర్మాణ పనులను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు 41వ డివిజన్లో 8 కోట రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అధిక సంఖ్యలో ఈ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించి ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలు నిశ్శబ్దంగా తిరిగి మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం కొన్ని పచ్చపత్రికలు, తామంటే గిట్టనివారు చేసే మోసపూరితమైన, అవాస్త ప్రచారాల తప్పా ఎక్కడ కూడా ప్రభుత్వంపైన వ్యతిరేకత లేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. 1.99 కోట్ల రూపాయల నిధులతో పూర్తి చేసుకున్న అభివృద్ధి నిర్మాణ పనులను ప్రారంభించేందుకు 41వ డివిజన్ కు విచ్చేసిన ఎంపీ, రూరల్ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక డివిజన్ కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మితో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. అభివృద్ధి నిర్మాణ పనుల ప్రారంభించేందుకు, ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనసాగుతున్న పలికారు. డివిజన్ ప్రజలకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అభివాదం చేస్తూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. చిరునవ్వుతో తమను పలకరించి యోగక్షేమాలును అడిగిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్థానిక ప్రజలు అభిమానంతో మద్దత్తు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, స్థానిక డివిజన్ వైఎస్సార్సీపీ నాయకులు ఏలూరు గోపి ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, రామ్మూర్తి, శ్రీనివాసులు, వేణు, బాషా, ప్రసాద్, ఫిరోజ్ ఖాన్, పరశురాం, లలిత, సావిత్రమ్మ, కొండమ్మ, చంటి, తేజ, నాగరాజు, మణికంఠ, మస్తాన్ రెడ్డి, హరి తదితరుల తోపాటు రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, జెడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ యేసు నాయుడు, జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, కో–ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబీనా, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, మండల వైసీపీ అధికార ప్రతినిధి లంకా రామ శివారెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ మొయిల్లా సురేష్ రెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి నగర వైసీపీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు వారాల లక్ష్మీనారాయణ, దారా వంశీ, తురక సూరిబాబు, ముత్తంగి రామయ్య, కొండేటి నరసింహారావు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.